తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

ఆదివారం

07 ఏప్రిల్ 2024

పేజీలు : 08

Follow :






## ప్రాజెక్టుల్లో నీరు లేక ఎండిన పంటలు

- పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరాకు రూ.25 వేల పరిహారం అందించాలి
- తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

మక్తల్,ఏప్రిల్7(జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం తక్షణమే అందజేసి ఆదుకోవాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్ కు రైతు సమస్యలపై బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు డిసెంబర్ 9 న చేస్తామని చెప్పిన రెండు లక్షల ఋణ మాఫి వెంటనే అమలు చేయాలన్నారు.

మిగతా7లో

## అనుమతి లేని పాఠశాలలు, కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- 10వ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం క్లాసులు ప్రారంభించిన ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు
- ఫీజుల పేరుతో పేరెంట్స్‌ను వేధిస్తున్న ప్రైవేటు పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు
- డిఐఈఓ, డీఈవోలు వెంటనే స్పందించాలి
- పాలమూరు జిల్లా ఏబీవీపీ కన్వీనర్ సతీష్



మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పాలమూరు జిల్లానీ కొన్ని ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు వేసవి సెలవుల్లో కూడా అదనపు తరగతుల పేరుతో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాసిన విద్యార్థులకు ఇప్పుడు ఇంటర్మీడియట్ సెకండియర్ క్లాసులు, 9వ,తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఇప్పుడే 10వ తరగతి అదనపు తరగతులు నిర్వహిస్తు ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని, అలాంటి విద్యా సంస్థలపై డిఐఈఓ, డీఈవోలు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పాలమూరు జిల్లా ఏబీవీపీ కన్వీనర్ సతీష్ డిమాండ్ చేశారు. శనివారం పాలమూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 7లో..



## ఎన్నికల నిబంధనలు కొల్చారంకు వర్తించవా

- దాడుల సమాచారం చేరవేయడంలో డ్రైవరే కీలకపాత్ర
- రంగంపేటలో బెల్ట్ దుకాణం నిర్వాహకుడుపై కేసు నమోదు.

కొల్చారం ఏప్రిల్ 06 (జనం సాక్షి)

నమ్మదగిన సమాచారం కొల్చారం మండలంలో నీ వివిధ గ్రామాలలో ఎక్సైజ్ శాఖ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది బెల్టు దుకాణాలు, అనుమతులు లేని కల్లు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ సిబ్బంది దాడులకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందడంతో మండలంలోని దుంపలకుంట చౌరస్తా రంగంపేట , సంగయ్యపేట్, కిష్టాపూర్, కొల్చారం అంశానిపల్లి తదితర గ్రామాలలో నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణాలు అనుమతులేని కళ్ళు దుకాణాలను నిర్వాహకులు మూసి వేసినట్లు తెలిసింది. 7లో..

## కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

**రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం**

**బిఆర్ఎస్ వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్**



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 06( జనంసాక్షి)

బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వనపర్తి కలెక్టరేట్ సమీపంలో రైతుల పక్షాన జిల్లా బిఅరెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా బిఅరెస్ నాయకులు,రమేష్ గౌడ్, నంది మల్ల అశోక్, కర్రేస్వామీ, రఘుపతి రెడ్డి, దేవర్ల నరసింహ గౌడ్ నాయక్ మాట్లాడుతూ రైతులు పంటలు ఎండిపోయి హరిగొస పడుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ చూస్తూ రైతులను అవమానిస్తున్నారని విమర్శించారు. 7లో..



## ప్రతి రైతు వినియోగదారుడే

మఖ్తల్ ఏప్రిల్ 06 (జనంసాక్షి)

ప్రతి రైతు వినియోగదారుడేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.దత్తాత్రేయ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మక్తల్ మండలంలోని రుద్రసముద్రం మరియు దండు గ్రామాలలో రైతు చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.దత్తాత్రేయ హజరారయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రైతు వినియోగదారుడేనని తాను ఖరీదు చేస్తున్న విత్తనాలు మరియు క్రిమి సంహారక మందుల యొక్క రసీదు లు, బిల్లులు జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. ఒకవేళ తాము కొనుగోలు చేసిన విత్తనాలు సరిగా పని చేయకపోయినా విత్తనాలు మొలకెత్తకపోయినా 7లో..

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**44ఏళ్లకే ప్రపంచ ఖ్యాతి గాంచిన బిజెపి**

**బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
అనతి కాలంలోనే బిజెపి ప్రపంచ ఖ్యాతి గాంచిందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురా వు నామాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రతంగ పాండు రెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో నాగురావు నామాజీ బిజెపి జెండా విష్కరణ చేశారు. అనంతరం నాగురావు, రతంగ్ పాండు రెడ్డి మాట్లాడుతూ బిజెపి నేడు 23కోట్లకు పైగా సభ్యత్వం కలిగి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు.ఈ పార్టీ నేతృత్వంలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్రమోడీ భారత దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిపారని అన్నారు. మూడో సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి విశ్వగురు కాబోతుందని అన్నారు. ఈ సారి బిజెపి కూటమికి 4వందలకు పైగా ఎంపి స్థానాలు కల్పించేందుకు ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలని కోరారు.కాగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త ఇంటిపై బిజెపి జెండాను ఆవిష్కరించారు.ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు టిఫిన్ బాక్స్ బైటక్ నిర్వహించి పోలింగ్ బూత్ వారీగా సహపంక్తి అల్పాహారం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘురామయ్య గౌడ్, సత్య యాదవ్, రఘువీర్ యాదవ్, లక్ష్మీశ్యామ్ ,నందు నామాజీ, సైదప్ప, మిర్చి వెంకటయ్య, శ్యామ్ సుందర్ గౌడ్, ఆపిరెడ్డి పల్లి రాము, కౌన్సిలర్లు, నాయకులు పేర్కొన్నారు.

# హామీలను అమలు ఎప్పుడు..?

**బిఆర్ఎస్ నిరసనలో**

**ఎస్ఆర్ రెడ్డి డిమాండ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో**

**(జనం సాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో మాజీ శాసన సభ్యులు యస్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో రైతుభరోసా పేరిట కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్కహామీని నిలబెట్టుకోలేదు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చి 4 నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోగా, రైతులను ఇష్టారీతిగా అవమానాలకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు విడుదలలో జాప్యం, కరెంట్ కోతలు, ధాన్యానికి రూ.500 బోనస్ హామీ ఇచ్చి



నిలబెట్టుకోకపోవటమే కాకుండా కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో 209 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు అని బీఆర్ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ అన్ని జిల్లాల్లో రైతు దీక్షలు చేయనున్నది. పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రైతుదీక్షలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం రైతు లకు సకాలంలో రైతు బంధు, రైతు భీమా, వారికి బోనస్‌లు ఇవ్వాలని యస్.రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అమ్మకోళ్ళ శ్రీనివాస్ రెడ్డి, వేపురు రాములు, విజయ్ సాగర్, గురునాథ్ గౌడ్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రికి తాళం వేసిన యజమాని

- **రోజు వచ్చి బయటే ఉంటు వెనుదిరుగుతున్న డాక్టర్ సిబ్బంది, రోగులు**
- **పది నెలలుగా జీతాలు రాక అష్ట కష్టాలు పడుతున్న సిబ్బంది**



**తూప్రాన్ ఏప్రిల్ 6(జనం సాక్షి):**
కార్మికులకు వైద్య సేవలు అందించవలసిన తూప్రాన్ ఈఎస్ఐ ఆసుపత్రి ఈ గత ఎనిమిది నెలలుగా కిరాయి చెల్లించకపోవడంతో భవనాన్ని యజమాని ప్రతాపరెడ్డి ఇంటికి తాళం వేశారు. దీనితో ఆసుపత్రి సిబ్బంది వివిధ గ్రామాల నుంచి ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఈఎస్ఐ ఆసుపత్రి మూతపడడంతో వెనుతిరిగి పోతున్నారు. వివిధ కంపెనీలలో పనిచేసే కార్మికులుకు ఏసైపీఎఫ్ కంపెనీ ప్రభుత్వానికి చెల్లిస్తుంది. ఈఎస్ఐ ద్వారా కార్మికులకు ఏ అనారోగ్యం వచ్చిన ఈ ప్రమాదం వచ్చిన ఈఎస్ఐ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు ఇస్తుండేవారు. ఆసుపత్రి భవన యజమానికి గత ఎనిమిది నెలలుగా అద్దె ఇవ్వకపోవడంతో ఆయన ఆసుపత్రి సెటర్లకు తాళం వేశారు ఎప్పుడో నిర్ణయించిన ధర ప్రకారం నెలకు 9000 అద్దె చెల్లించేవారు. తూప్రాన్ మున్సిపల్ అయినప్పటికీ అద్దె పెంచక పోవడంతో ఖాళీ చేయాలంటూ గతంలో ఆయన ఆసుపత్రి డాక్టర్కు తెలిపారు. అయినా పై నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఎనిమిది నెలల అద్దె చెల్లించే వరకు ఆసుపత్రి తాళం తీసేది లేదంటూ కరాకండిగా చెప్పడంతో డాక్టర్ మరియు సిబ్బంది ఏమి చేయలేకపోయారు. నూతన అద్దె అగ్రిమెంట్ చేస్తారా లేదా ఖాళీ చేస్తారా అంటూ యజమాని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తూప్రాన్ ఏప్రిల్ 6(జనం సాక్షి):**
మనోహరాబాద్ మండల పరిధిలోని నాలుగు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిఆర్డిఓ సార్ ఆదేశాల మేరకు పరికి బండ లింగారెడ్డిపేట్ రంగయ్యపల్లి కూచరం గ్రామాలలో ధాన్యం కొలుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు రైతులు తమ పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలని విక్రయించాలని ఆయన రైతులకు సూచించారు. నాలుగు గ్రామంలో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా కనీసం మద్దతు ధర ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వము నాలుగు గ్రామాలలో వారి ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అవి అనగా 1)పరికిబండా 2)లింగరెడ్డిపేట్ 3)రంగయ్యపల్లి 4)కూచారం ఈ కార్యక్రమంలో మండల సమైక్య కార్యదర్శి పద్మ, ఏఈఓ సచిన్, సిసి విజయలక్ష్మి శోభారాణి, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, గ్రామ సంఘం లీడర్లు, వివోఏలు రైతులు పాల్గొన్నారు.



# రైతులారా దళారులను నమ్మి దగా పడొద్దు



**వ్యవసాయ విస్తరణ అధికారి రజిత**

**వీపనగండ్ల, ఏప్రిల్ 6 (జనం సాక్షి).**
వీపనగండ్ల మండల కేంద్రంలో మహిళా సమాఖ్య వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి ఏ. రజిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మవద్దని, ప్రభుత్వమే చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని సలహా ఇచ్చారు. ఏ గ్రేడ్ ధాన్యానికి అయితే 2203/- రూపాయిలు, బి గ్రేడ్ ధాన్యం అయితే 2183/- రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. రైతులు చాలా శ్రమపడి పంటలు పండిస్తున్నారని రైతు సోదరులు ప్రైవేట్ దళారులను నమ్మితే మోసపోయే అవకాశం ఉన్నందున రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోవాలని సలహా ఇచ్చారు. రైతులు వరి ధాన్యాన్ని అమ్మిన తర్వాత పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, వ్యవసాయ అధికారి ఇచ్చిన పత్రం, ఆధార్ కార్డుకు లింక్ అయినా చరవాణి నంబర్ ను తీసుకొని వ్యవసాయ అధికారి కార్యాలయం దగ్గరికి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యురాలు ఎల్లమ్మ, చెన్నమ్మ, సిసిజె వీరయ్య, హమాలీలు మరియు రైతులు పాల్గొన్నారు.

## శనిదేవాలయంలో ప్రత్యేక పూజలు

**నారాయణపేట మండలం (జనం సాక్షి):**
నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్‌లోని శనిశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం శని త్రయోదశిని పురస్కరించుకొని భక్తులు స్వామి వారికి నల్ల వస్త్రాలు సమర్పించి తైలాభి షేకం పుష్పాలంకరణ ప్రత్యేక పూజలు నైవేద్యం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ తోపాటు మహిళలు పరిసర ప్రాంత ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు.





## అడవి పంది దాడిలో మృతి చెందిన వ్యక్తికి రూ.10,లక్షల ఎక్స్‌గ్రేషన్ అందజేత

**బాధిత కుటుంబానికి అందజేసిన మెదక్ అటవీశాఖ అధికారులు**

**డిఎఫ్‌వో రవిప్రసాద్**

**చిలప్ చేడ్ ఏప్రిల్ 06 (జనంసాక్షి):**
అడవిపంది దాడిలో గాయపడి మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.10,లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. మెదక్ అటవీశాఖ అధికారి రవిప్రసాద్ వివరాల్లోకి వెళితే చిలప్ చేడ్ మండలంలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన పన్యాల శంకరయ్య గత రెండు నెలల క్రితం అడవిపంది దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. అడవిపంది దాడిని పరిశీలించిన అటవీశాఖ అధికారులు బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే బాధిత కుటుంబానికి శనివారం నాడు మెదక్ అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ అధికారి రవిప్రసాద్ రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు.మరో రూ. 5 లక్షల రూపాయల చెక్కును వారి ఖాతాలో జమచేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్, వెంకటరావుపేట్ సెక్షన్ ఆఫీసర్ ఎండి కరిమొద్దీన్, కుటుంబ సభ్యులు పోచయ్య భాగమ్మ ఉన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశాలు

**గద్వాల నడిగడ్డ, మార్చి 6 జనం సాక్షి.**

జోగులాంబ గద్వాల ప్రభుత్వ వైద్య కళాశాలప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ రెసిడెంట్స్, ట్యూటర్ లుగా ఉద్యోగాల నియామకం కొరకు తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసేందుకు జిల్లా సెలక్షన్ కమిటీ నోటిఫికేషన్ విడుదల చేసినది. ఇందులో భాగంగా, ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా వున్న 7 ట్యూటర్, 22 సీనియర్ రెసిడెంట్స్ పోస్టుల భర్తీకి వాక్-ఇన్-ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసిన వారికి తాత్కాలిక నియామకం క్రింద గౌరవ వేతనం చెల్లించనున్నది. 31.03.2025 వరకు ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో తాత్కాలికంగా నియమించనున్నట్లు కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఎంపికైన సీనియర్ రెసిడెంట్‌కు నెలకు రూ.92,575/-, ట్యూటర్‌కు రూ. 57,700/- గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుంది. జిల్లాలో ఖాళీగా ఉన్న 2 అనాటమీ, 2 ఫిజియాలజి, 2 బయో కెమిస్ట్రీ, 1 ట్యూటర్ పోస్టులకు,1 అనాటమీ, 1 ఫిజియాలజి, 1 బయో-కెమిస్ట్రీ, 1 ఫార్మకాలజీ, 1 పాథాలజీ ,1 మైక్రోబయాలజీ, 1 ఫోరెన్సిక్ మెడిసిన్, 1 కమ్యూనిటీ మెడిసిన్, 2 జనరల్ మెడిసిన్, 2 జెనెరల్ సర్జరీ, 1 సైకియాట్రి, 1 పీడియాట్రిక్స్, 1 ఆర్థోపెడిక్స్, 1 ఈ.ఎన్.టి, 1 ఆప్తమలజి,1 ఓ.బి.జి, 1 రేడియో దయాగ్నోసిస్, 2 అనస్థీషియా, 1 డివిఎల్ సీనియర్ రెసిడెంట్స్ కాంట్రాక్ట్ పోస్టులకు భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు గాను ఈ నెల 10 వ తేదీన జోగులాంబ గద్వాల ఐడిఓసి సమావేశం హాల్‌లో ఉదయం వాక్-ఇన్- ఇంటర్వ్యూ నేరుగా నిర్వహించడం జరగనుంది. సీనియర్ రెసిడెంట్ పోస్టులకు ఎంబీబీఎస్‌తో పాటు ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ, ట్యూటర్ పోస్టులకు ఎంబీబీఎస్ అర్హత కలిగి తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ అయి ఉండాలి. అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూ సమయంలో దరఖాస్తుతో పాటు వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ సర్టిఫికెట్లను కచ్చితంగా తీసుకొని రావలసి ఉంటుంది. ట్యూటర్ మరియు సీనియర్ రెసిడెంట్ పోస్టులకు దరఖాస్తుదారుడి వయస్సు తప్పని సరిగా 31.03.2024 నాటికి 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండాలని , స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. నిబంధనల మేరకు అర్హత కలిగిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెలక్షన్ కమిటీ తెలియజేసినది.



# 44వ బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సమావేశం

**కృష్ణ ఏప్రిల్ 06 (జనం సాక్షి)**

మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సమావేశం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకునిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కొండయ్య, నియోజకవర్గం ఇంచార్జి కర్నె స్వామి, ప్రభారీ బొక్క బాలి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శి జి శ్రీనివాస్, నల్లే నర్సప్ప, ద్యావరింటి నర్సిహ్మరెడ్డి, ఎంపీటీసీ బలరాంరెడ్డి స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ హన్మంత్రాయ, మోహనకుమార్, బూత్ అధ్యక్షులు బసవలింగ, రవి గౌడ తదితరులు పాల్గొన్నారు.



# తుక్కుగూడ సభను విజయవంతం చేయండి

## వెల్దుర్తి మండలం నుండి వేలాదిగా తరలి వెల్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**మెదక్ ఏప్రిల్ 6 (జనం సాక్షి)**

తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జన జాతర మహాసభకు వెల్దుర్తి మండలం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు బయలుదేరారు ముఖ్యంగా అటు దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎన్నో సంక్షేమ పథకాలు అమలులోకి వస్తాయని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వస్తుందని ఉపాధి హామీ కూలీలకు దినసరి కూలీ 400కు పెంచడం జరుగుతుందని మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఆరు సంక్షేమ పథకాలు నాలుగు సంక్షేమ పథకాలు అమలులోకి రాగా త్వరలో నే మరో రెండు సంక్షేమ పథకాలు ప్రారంభించుకోవడం జరుగుతుందని జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.



# వెల్దుర్తిలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**మెదక్ ఏప్రిల్ 6 (జనం సాక్షి)**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల పార్టీ అధ్యక్షులు చెంది నర్సింలు బిజెపి జెండా ఎగరవేశారు. అనంతరం పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణను కూడా చేయడం జరిగింది. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ దేశంలో ఒక నిబద్ధతతో పనిచేస్తున్న వాటిని పార్టీ అని రెండు ఎంపీ స్థానాలు ఉన్న పార్టీ అలాంటిది ఈరోజు 345 స్థానాలకు ఎదగడం జరిగిందంటే పార్టీ దేశం కొరకు ఏ రకంగా పనిచేస్తుందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉన్నదని పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కోదండ శేఖర్ గౌడ్ అన్నారు. రానున్న రోజుల్లో మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని రఘునందన్ రావును లక్షపై చీలుకు మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదన్నారు.

# తెలంగాణలో 17కు 17 సీట్లు గెలువాలి

## బిజెపి సీనియర్ నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ టౌన్, ఏప్రిల్ 6(జనం సాక్షి):**

భారతీయ జనతాపార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 120, 121 బూతుల గాను ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జైతెలంగాణ భవన్‌లో బూత్ అధ్యక్షులు తీగెల రంజిత్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రసంగిస్తూ మనప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దశాబ్దంలో గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విధంగ వివిధ రంగాలలో అభివృద్ధిలో దూసుకపోతుందని, ప్రపంచంలో అత్యున్నత శ్రేణి దేశాలసరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత భారతీయ జనతాపార్టీదేనని అన్నారు. అన్ని పోరాటాలు చేసిన బిజెపి అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేయాల్సిన అవకాశం కొరకు ఎదురు చూసిన కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు మోడీ కి ఓటేసే అమూల్యమైన మంచి అవకాశం వచ్చిందని, కాబట్టి తెలంగాణలో 17కు 17 లోకసభ సీట్లు గెలువాలని, నాగర్



కర్నూల్‌లో పోతుగంటి భరత్ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జె.రామచంద్రారెడ్డి, పార్వతయ్య, కృష్ణారెడ్డి, వెంకట్రెడ్డి, వంశీమోహన్, తిరుపతిరెడ్డి, కనక శ్రీనివాసులు, జక్కరాంరెడ్డి, ఆంజనేయులు, బాస వెంకటేశ్వర్లు, డాక్టర్ మానస, విజయకుమార్ తదితరులు పాల్గొనడం అయినది.



# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**వెల్దుర్తి ఏప్రిల్ 6 (జనం సాక్షి)**

శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో 46వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఉదయాన్నే గణపతి హోమం వాస్తు పూజ స్వామివారికి శత వృద్ధాభిషేకాలతో పాటు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారికి సహస్ర పుష్పార్చన కార్యక్రమంతో పాటు కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వేద పండితుల మధ్య శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అభిజిత్ లగ్న ముహూర్తాన స్వామి వారు అమ్మవారిని పరిణయ మాడారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డి తో పాటు జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి మహేష్ రెడ్డి తలారి మల్లేశం తో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఈ కళ్యాణ తంతు జరపడం వల్ల సమస్త లోకానికి శుభాలు జరుగుతాయి అన్న నమ్మకంతో ఈ కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పీపాడ్ పల్లిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**రాయికోడ్ ఏప్రిల్ 06 (జనం సాక్షి)**

రాయికోడ్ మండల్ పీపాడ్ పల్లి గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జెండా ఎగురవేయడం జరిగింది. అనంతరం రాయికోడ్ మండల్ బిజెపి ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రి మోడీని గెలిపించాలని మోడీ గారు చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్క ఓటరుకు తెలియచేయాలనీ ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఈ నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పటేల్‌కు ఓటు వేసి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించి ప్రధానమంత్రికి బహుమతిగా మన ఇవ్వాలని కోరారు. అలాగే రామ రాజ్య కోసం ప్రతి ఒక్క కార్యకర్త తన వంతు సహాయముగా కష్టపడి పార్టీ కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీపాడ్ పల్లి గ్రామ బిజెపి అధ్యక్షులు శివప్రసాద్, రాయికోడ్ మండల్ బిజెపి ఉపాధ్యక్షులు రాజు ముదిరాజ్, బూత్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి ఎన్ రాజు, బిజెవైఎం కార్యదర్శి మల్లేష్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఏర్పాట్లు చేయండి

### అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న సందర్భంలో పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో లైన్ డిపార్ట్మెంట్ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోవు ఓపెన్ స్కూల్ ఎస్ ఎస్ సి/ ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మూడు ఎస్ ఎస్ సి కి సెంటర్,750 మంది విద్యార్థులు మరియు ఇంటర్ కు నాలుగు సెంటర్లు, 1178 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, డిటిఓ యాదగిరి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఎసిజి ఈ రమేష్, వైద్యశాఖ అశోక్ తదితరులు పాల్గొన్నారు



## బిజెపి గెలుపుకు సైనికుల్లా పని చేయాలి

### మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని నారాయణపేట జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ పిలుపు నిచ్చారు. శనివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోది పిలుపు మేరకు 15వార్డ్ సుభాష్ రోడ్‌లో టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో బూత్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు అంతకు ముందు వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు ప్రపంచ దేశాలు గర్వించదగ్గ ప్రధాని మోది అని కేంద్రంలో మోది ప్రభుత్వం వల్లే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు ఇకార్యక్రమంలో శక్తికేంద్ర ఇంచార్జ్ సత్యనారాయణ, గోవింద్ గేరి లక్ష్మి కాంత్, బూత్ అధ్యక్షులు గోపాల్, వార్డ్ ప్రధాన కార్యదర్శి రేణుఖ కృష్ణ గౌడ్, కొనంగేరి రాములు, మన్నే రామకృష్ణ ఉమాపతి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభివృద్ధికి కృషి

**శివ్వంపేట, ఏప్రిల్ 6 (జనం సాక్షి):**

మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పేర్కొన్నారు. పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన శివంపేట ముస్లిం, మైనార్టీ సోదరులకు, అలాగే ముస్లిం మహిళలకు శనివారం ఆయన బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్తా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వారాల గణేష్, సాన్, షేక్ అలీ వర్రె మల్లేష్ యాదవ్, వంజరి గౌరీ శంకర్, వజ్జ శ్రీనివాస్, బిజిలిపూర్ సత్తయ్య, దావూద్ చాకలి శ్యామ్, గడిగూడెం సింహం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

**మక్తల్ ఏప్రిల్ 06 (జనం సాక్షి)**

అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో మినీ స్టేడియం గ్రౌండ్ నుండి ఎల్బీ కాలనీ పురవీధుల గుండా రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులు, క్రీడాకారిణులు జాతీయ జెండాలు చేతపట్టుకొని ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం జండా ఊపి ప్రారంభించారు. అనంతరం గోపాలం మాట్లాడుతూ 1896 ఏప్రిల్ 6న మొదటి ఆధునిక ఒలంపిక్స్ ప్రారంభము ప్రారంభించాలని తెలిపారు. ఆ రోజును జ్ఞాపకం చేసుకోవడానికి అంతర్జాతీయ క్రీడా దినోత్సవంను జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ అభివృద్ధి మరియు శాంతి కొరకు, మానవాళి హక్కుల పురోభి వృద్ధి, సామాజిక, ఆర్థిక అభివృద్ధిపై క్రీడలు చూపే సానుకూలిత ప్రభావాన్ని గుర్తించుటకు అంతర్జాతీయ క్రీడా దినోత్సవం ముఖ్య ఉద్దేశమని అన్నారు. వివిధ వర్గాల శాంతి, సామరస్యాలపై ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజల్లో అవగాహన కల్పించుట ఏ ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని అన్నారు. 2013లో ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు 2014 ఏప్రిల్ 6 నుండి అంతర్జాతీయ క్రీడా దినోత్సవం ప్రపంచమంతా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. క్రీడల వలన




మానసిక ఉల్లాసము, శారీరక దృఢత్వం, సమాజంలో గౌరవం, దక్కుతాయని అన్నారు. ఈ ర్యాలీలో ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి సి. అమ్రేష్, జాతీయస్థాయి క్రీడాకారులు, క్రీడాకారిణులు, ఎస్. రమేష్, బి. దామోదర్, వెంకటేష్, స్వప్న, లక్ష్మీ, మధుప్రియ, మహేశ్వరి, వెంకటేష్, స్వప్న క్రీడాకారులు పాల్గొన్నారు.

## గీతం అధ్యాపకుడికి సెర్చ్ పరిశోధనా ప్రాజెక్టు

**పటాన్చెరు ఏప్రిల్ 06(జనం సాక్షి)**

హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ సుధాకర్ సింఘాకు భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగానికి చెందిన పరిశోధనా బోర్డు (సైన్స్, భూగర్భ జలాల అంచనా కోసం పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసింది. ఈ విషయాన్ని సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్. అఖిలేష్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 'చత్తీస్ గఢ్, మధ్య భారతంలోని రాయపూర్ జిల్లాలో భూగర్భ జలాల కృత్రిమ మేధ మెషిన్ లెర్నింగ్ ఆధారిత గుణాత్మక, పరిమాణాత్మక అంచనా" పేరిట చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు సెర్చ్ తగిన పరిపాలనా అనుమతులను మంజూరు చేసినట్టు ఆయన వివరించారు.



36 నెలల కాల వ్యవధి గల ఈ ప్రాజెక్టుకు రూ.32,03 లక్షల గ్రాంటును మంజూరు చేసినట్టు తెలిపారు. నీటి వనరుల నిర్వహణ సవాళ్లను పరిష్కరించడంలో, ఈ ప్రాంతంలో స్థిరమైన భూగర్భ జలాల వినియోగాన్ని నిర్ధారించడంలో ప్రాజెక్టు కీలక భూమిక పోషించనుందన్నారు. ఈ పరిశోధనలో సాయపడేందుకు గాను జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) అవసరం ఉందని, వాటర్ రిసోర్సెస్ లేదా పర్యావరణ ఇంజనీరింగ్ లో ఎంఈ/ఎంటెక్ డిగ్రీతో పాటు గేట్ అర్హత సాధించిన వారికి ప్రాధాన్యం ఉంటుందని డాక్టర్ అఖిలేష్ పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 782 823 4148ను సంప్రదించాలని సూచించారు. భారత శాస్త్ర-సాంకేతిక విభాగం నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ సింఘాను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య తదితరులు అభినందించి, గడువులోగా పరిశోధనను పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కార్యకర్తలే భారతీయ జనతా పార్టీకి పట్టుకొమ్మలు

**మక్తల్ ఏప్రిల్ 06 (జనం సాక్షి)**

కార్యకర్తలే భారతీయ జనతా పార్టీకి పట్టుకొమ్మలని నియోజకవర్గ ఇన్చార్జి కర్ని స్వామి అన్నారు. భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండాను కౌన్సిలర్ కర్ని లక్ష్మి స్వామి ఎగురవేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి కర్ని స్వామి మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో ఉన్నత స్థానాన్ని నిలిపినటువంటి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందుతూ ప్రజలకు చేరువైందని అన్నారు. కార్యకర్తలే భారతీయ జనతా పార్టీకి పట్టుకొమ్మలని అన్నారు. మరోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కావడానికి మహబూబ్నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ కర్ని లక్ష్మి స్వామి, నియోజకవర్గ ఇంచార్జ్ కర్ని స్వామి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి, వర్కుర్ ఆంజనేయులు, పూల శీను మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దౌల్తాబాద్ ఏప్రిల్ 6(జనం సాక్షి)**

బిజెపి పార్టీ ఆవిర్భవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేసి దేశంలో నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిని చేసేందుకు కృషి చేస్తామన్నారు. మెదక్ ఎంపీగా మాధవనేని రఘునందన్ రావును గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోతరాజు కిషన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కుమ్మరి నర్సింలు, ఓ బి సి మండల అధ్యక్షుడు తుమ్మల గణేష్, బీజేవైఎం అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్, బిజెపి నాయకులు సత్యనారాయణ గౌడ్, ముబారస్ పూర్ మాజీ ఉపసర్పంచ్ స్వామి, బిక్షపతి గౌడ్, కురుమ గణేష్, ముత్యం గారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ జనజాతర సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**మక్తల్, ఏప్రిల్6(జనంసాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల కోసం తుక్కుగూడలో నిర్వహించిన జన జాతర సభకు మక్తల్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జన జాతర సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జన జాతర సభకు మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జన జాతర సభకు భారీ ఎత్తున తరలి వెళ్ళారు. ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా అఖిలభారత కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు మల్లికార్జున కర్గే, పార్టీ ప్రధాన నాయుడు రాహుల్ గాంధీ పాల్గొంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్ మాట్లాడుతూ ఇట్టి సభలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ముఖ్య అతిథుల చేతుల మీదుగా విడుదల చేయడం జరుగుతుందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 5గ్యారెంటీ హామీ పథకాలను అమలు పరుస్తామని హామీ ఇవ్వడం జరుగుతుందన్నారు. జనజాతర సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో బోయ రవికుమార్, గోలపల్లి నారాయణ, కావలి తాయప్ప, కృష్ణమూర్తి, కావలి ఆంజనేయులు, బోయ వెంకటేష్, వెంకటేష్, మందుల నరేందర్, గుంతలి శివకుమార్, జి.రవికుమార్, కల్మూరి గోవర్ధన్, వాకిటి శ్యామ్, మెస్సిన్ నాగరాజు, బోయ నరసింహ, ఫయాజ్ ,సాదిక్ అసముద్దీన్ , పెద్దింటి మల్లేష్ ,సురేష్ కుమార్, మెకానిక్ రాము, రత్న కుమార్, కృష్ణ, ఆంజనేయులు, వడ్డే బాలరాజు, నర్సింగ్, వాకిటి భాస్కర్, తదితరులు ఉన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కమలం జెండా ఎగరాలి



టిఫిన్ బైటక్‌లో బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మక్తల్, ఏప్రిల్ 6 (జనం సాక్షి)**

పాలమూరు పార్లమెంటు ఎన్నికల్లో కమలం జెండా ఎగరాలని ఆదిశగా బిజెపి శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య పిలుపునిచ్చారు. భారతీయ జనతాపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మక్తల్ మండలంలోని మాద్వార్ గుట్ట శ్రీగట్టు తిమ్మప్ప దేవాలయం వద్ద బిజెపి టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు తమ ఇంటి నుండి టిఫిన్ బాక్స్ తీసుకొచ్చి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని పార్టీ బలోపేతం కోసం చేపట్టవలసిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మాద్వార్ వద్ద బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో పాలమూరు పార్లమెంటు స్థానంలో అరుణమ్మను గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలన్నారు. అందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పనిచేసి గెలిపించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ బాల్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, జిల్లా నాయకులు సోంశేకర్ గౌడ్, దేవరింటి నరసింహ రెడ్డి, దాదన్ పల్లి ప్రతాప్ రెడ్డి, కనకరాజు, రవీందర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జి.బలరాంరెడ్డి, చిట్యాల లక్ష్మణ్, జి.నారాయణ, శ్రీనివాసులు ,నల్లే నర్సప్ప, విద్యాసాగర్, రాజాగౌడ్, బి.రాజశేఖర్, మహాద్వార్ ఆశప్ప తదితరులు పాల్గొన్నారు

## వాహనాలను వేగంగా నడిపితే చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**కృష్ణ, ఏప్రిల్ 06 (జనం సాక్షి)**

మండలం గుడెబల్లూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని టైరోడ్‌లో అంతరాష్ట్ర జాతీయ రహదారిపై మితిమీరిన వేగంతో వాహనదారులు వాహనాలను నడుపుతుండడం వలన నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు కృష్ణ ఎస్సై ఎస్.ఎం నవీద్ కృష్ణ చెక్‌పోస్ట్ వద్ద వాహనదారులు వాహనాలను అతివేగంతో నడపడం వలన జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని సూచిక డ్రమ్స్‌ను ఇసుక నింపి రోడ్డుకు ఇరువైపులా ఉంచడం జరిగిందని తెలియజేశారు. దీంతో జిల్లా హెడ్ క్వార్టర్ నుండి సూచిక డ్రమ్స్ ను తెప్పించడం జరిగిందని వాహనదారులు అతి వేగాన్ని తగ్గించడానికి వీలవుతుందని అందుచేత వాహనదారులు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాలను అతి క్రమించకుండా సంయమనం పాటిస్తూ వాహనాలను నిదానంగా నడపాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ తెలియజేశారు. ఎవరైనా సరే వాహనాలను అతివేగంగా నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలలో మీసాల రామన్న మద్దతు కోరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించిన మీసాల రామన్న

**వీపనగండ్ల, ఏప్రిల్ 7 (జనం సాక్షి)**

వీపనగండ్ల గ్రామ నివాసి అయిన మీసాల రామన్న కొల్లాపూర్ లో అక్షయ రికార్డింగ్స్ స్టూడియో స్థాపించడం చాలా అభినందనీయమని, మారుమూల గ్రామం నుండి వచ్చిన మీసాల రామన్న సమాజంలోని పేదలకు అన్యాయం జరిగితే తన వంతు పోరాటంతో న్యాయం చేయించడం చాలా అభినందనయమని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి అయిన నాకు మద్దతు ఇవ్వాలని కోరారు. దీనికి స్పందించిన మీసాల రామన్న సంఘం సభ్యులతో చర్చించి నిర్ణయం వెల్లడిస్తానని తెలిపారు. మీసాల రామన్న రికార్డింగ్ స్టూడియో, తెలంగాణ దండోరా కార్యాలయాన్ని, నాగర్ కర్నూల్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సందర్శించారు. మొదటిసారి తెలంగాణ దండోరా కార్యాలయాన్ని సందర్శించిన ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ దండోరా, తెలంగాణ జానపద కళాకారులతో కలిసి మీసాల రామన్న శాలువ తో ఘనంగా సన్మానం చేశారు. తదనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంటు రాజకీయాల గురించి, వివిధ అంశాల గురించి చర్చించినట్లు మీసాల రామన్న





తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, తెలంగాణ దండోరా నాయకులను ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అభిలాష్ రావు, బ్రహ్మయ్య, తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ, తెలంగాణ దండోరా రాష్ట్రం ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బొల్లె విష్ణు మాదిగ, జిల్లా నాయకులు దర్శనాల సాయికుమార్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు రాజగోపాల్, శ్రావణి, శిరీష, ప్రవళిక, మరియు తెలంగాణ దండోరా జిల్లా, తాలూకా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న మరికల్ పోలీసులు. మరికల్ మండలంలోని పూసల్ పహాడ్ నుండి ఆటోలో పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆటోలోని ఉన్న బియ్యాన్ని ఆటోను మరికల్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. సివిల్ సప్లై ఆర్ఐ కళప్ప పంచనామా నిర్వహించి, బియ్యం తరలిస్తున్న వ్యక్తిపై 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు, మరియు ఆ బియ్యం బస్తాలను మరికల్ చౌక ధర దుకాణం నెంబర్ 411007లో భద్రపరచడం జరిగిందని ఆర్ఐ కాలప్ప తెలిపారు.



# శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు

**కృష్ణ, ఏప్రిల్ 06 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో (ఐటిబిపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని ఎస్సై నవీద్ తెలిపారు. కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన కున్సి, ఆలంపల్లి గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నవీద్ గారులి మాట్లాడుతూ...లోక్ సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మరియు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.





# తాగు నీటి సమస్యపై క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవిక నివేదికలు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 06 (జనం సాక్షి)**

తాగు నీటి సమస్య పై క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవిక నివేదికలు ఇవ్వాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ భగీరథ ఇంజనీర్లు, ఎంపీడీవోలు, ఎంపివో లతో గ్రామాల్లో తాగు నీటి సరఫరా పై సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో వాస్తవిక నీటి డిమాండు ఎంత ఉంది, మిషన్ భగీరథ ద్వారా ఎంత నీరు సరఫరా అవుతుంది, మిగిలిన నీరు సరఫరా ఏ విధంగా జరుగుతుంది, నీటి సరఫరాలో ఉన్న ప్రస్తుత సమస్యలు ఎంటి, ప్రత్యామ్నాయ మార్గాలు ఏ విధంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు చేసుకున్నారో నివేదికను సాయంత్రంలోగా ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. నివేదిక వాస్తవికతతో ఉండాలని నివేదిక ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలన ఉంటుందని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ.ఈ మేఘా రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల్లో నీరు లేక ఎండిన పంటలు

మొదటి పేజీ తరువాయి..



వరి ధాన్యం కి క్వింటాల్ కు మద్దతు ధర మీద రూ.500 బోనస్ ఇవ్వాలని అవసరమైన ప్రతిచోటా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. రైతు సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ధ్వజమెత్తారు. తక్షణం రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం మెడలు వంచి రైతులను ఆదుకునే దాకా బిఆర్ఎస్ ఉద్యమాన్ని చేపడుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు. రైతు నష్టపోతే పట్టించుకోని ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని అన్నారు. పంటలు ఎండిపోతుంటే పాలకులు మాత్రం రైతు సమస్యలను పట్టించుకోకుండా పార్టీ కార్యక్రమాల పేరుతో కాలం వృధా చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. సాగునీటి పట్ల స్థానిక ఎమ్మెల్యేకు ఏమాత్రం అవగాహన లేదని అన్నారు. గతంలో 10 ఏళ్ల పాటు యాసంగిలో సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్ల ద్వారా రైతు పంటలకు సాగునీరు అందించి పంటలను కాపాడినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటి నిల్వలు లేక రైతు పంటలన్నీ ఎండిపోతున్నాయని అందుకు ఎమ్మెల్యే అవగాహనరాహిత్యమే కారణమని ఆయన ధ్వజమెత్తారు. నియోజకవర్గం మొత్తంలో పెద్ద ఎత్తున పంటలు ఎండిపోయి రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. మక్తల్ పట్టణ సమీపంలో తన సొంత పొలంలోనూ మూడు ఎకరాల వరి పంట పూర్తిగా ఎండిపోయినట్లు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను వంచించారు తప్ప ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేకపోయారని అన్నారు. రైతుబంధు కూడా ఇప్పటికి 100 శాతం ఇవ్వలేదన్నారు. దానిమీద ఓ పాలసీ అంటూ లేదని దీంతో వ్యవసాయం కష్టంగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అమలు చేసేదాకా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో వెంటాడుతూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి .నరసింహ గౌడ్,మాగనూర్ పిఎసిఎస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి ,బి ఆర్ ఎస్ నాయకులు అమరేందర్ రెడ్డి ,చిన్న హన్మంతు, మహేశ్వర్ రెడ్డి ,లక్ష్మారెడ్డి, ప్రతాపరెడ్డి, జగ్గలి రాములు, మొగులప్ప, అన్వర్ హుస్సేన్, ఈశ్వర్ యాదవ్,జుట్ల శంకర్,శివారెడ్డి, వర్కుర్ మల్లారెడ్డి, మహిమూద్ ,పారేవుల ఆశిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,బండారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని పాఠశాలలు, కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

1అంతే కాకుండా ఇప్పటి నుండే విద్యార్థులకు, తల్లిదండ్రులకు మొదటి టర్మ్ ఫీజు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని వారు అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ, వేసవి సెలవుల్లో కూడా విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని సతీష్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దీనిపై ఉన్నత అధికారులు వెంటనే స్పందించి 'ఫీజు నియంత్రణ' చేసే విధంగా యజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా అదనపు తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలు, పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శివ, గణేష్, వంశీ, బలరాం, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు 2లక్షల ఋణ మాఫీ,ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 25లక్షల ఎక్స్ గ్రేసియ ఇవ్వాలని,ఎండిన ప్రతి ఏకారాకు 25వేల రూపాయల నష్టరిహారం ఇవ్వాలని, ధాన్యం కొనుగోలుపై 500రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.రైతులు విజయ్ కుమార్,పురుషోత్తం రెడ్డి, పెంటయ్య, చెన్న రాములు, చీర్ల కృష్ణ సాగర్, బొజ్జన్న, బీసన్న, యేసు, కురుమన్న, లాలూ నాయక్, సాయిలు, లక్ష్మాయ్య, సుదర్శన్ రెడ్డి, కురుమాన్నలు దీక్ష కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు వనం రాములు, వెంకటస్వామి, రాజశేఖర్, జాథ్రు నాయక్, పరంజ్యోతి, అవుల రమేష్ కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, కంచె రవి, నాగన్న యాదవ్ ,ఉంగలం. తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, సయ్యద్. జమీల్ల్, రవిప్రకాష్ రెడ్డి, రఘువర్దన్ రెడ్డి, జోహేబ్, పి.సురేష్, యుగంధర్ రెడ్డి మర్రికుంట శ్రీను, సిరి వాటి శంకర్, శిరిగిరి మన్యం, బి. అఖిలెందర్, శంతయ్య ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రైతు వినియోగదారుడే

మొదటి పేజీ తరువాయి..

వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం సంబంధిత శాస్త్రవేత్తలు ఎంక్వయిరీ చేసి సంబంధిత కంపెనీలపై కేసులు నమోదు చేస్తారని తెలిపారు. ఆ తర్వాత రైతు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు. అలాగే ఎవరైనా నకిలీ విత్తనాలను స్థానిక ఎరువులను అమ్ముతున్నట్లయితే రైతులు వారి సమాచారాన్ని రహస్యంగా పోలీసు వారికి తెలియజేయాలని కోరారు. న్యాయ సహాయం పొందాలనుకునే రైతులు 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి మాట్లాడుతూ తీగ జాతి మొక్కలకు సల్ఫర్ మందు పిచికారి చేయవద్దని, వరి వంగడం కు సంబంధించి ఎక్కువ నీరు ఉన్నప్పుడు మందులు కొట్టవద్దని తెలిపారు. న్యాయవాది సురేందర్ మాట్లాడుతూ భారత సమాజంలో మహిళ చట్టాలపై అవగాహన తక్కువగా ఉన్నదని అన్నారు. మహిళల రక్షణ నిమిత్తం గృహహింస చట్టము, ఫోక్సో చట్టము, నిర్భయ లాంటి చట్టములు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణ అధికారులు శివకుమార్, రవి కుమార్ పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు కొల్చారంకు వర్తించవా

మొదటి పేజీ తరువాయి..

మెదక్ ఎక్సైజ్ సర్కిల్ ఇటీవల సిబ్బంది భారీ ఎత్తున బదిలీలు జరగడంతో డ్రైవర్ మినహా ఎస్సైతో పాటు మిగిలిన సిబ్బంది అంతా కొత్త సిబ్బంది అని డ్రైవర్ మాత్రమే గతంలో పనిచేసిన వ్యక్తి అని అతను తనకు పరిచయం ఉన్న బెల్ట్ షాప్ నిర్వాహకులకు అనుమతులేని కల్లు దుకాణాల నిర్వాహకులకు అధికారులు గ్రామంలోకి వెళ్లకముందే సమాచారం ఇస్తూ కేసులు కాకుండా చూస్తూ ఉండడంతో అతనికి పెద్ద ఎత్తున డబ్బులు అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. రంగంపేట నుండి దుంపలకుంట వెళ్లే సమయంలో రంగంపేట దాటగానే సుమారు అరగంటసేపు హోటల్ వద్ద వాహనాన్ని ఆపి బెల్ట్ దుకాణాల నిర్వాహకులకు ముందస్తు సమాచారం ఇవ్వడంతో దుంపలకుంట చౌరస్తాలోని బెల్ట్ దుకాణాలన్నీ మూసివేసినట్లు తెలిసింది. రంగంపేటలో గ్రామపంచాయతీ సమీపంలో బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్న మచ్చ అరవింద్ బెల్ట్ దుకాణం పై దాడి చేసి కేసులు నమోదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద హోటల్లో పట్టా పగలే సిట్టింగ్ నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని హోటల్ నిర్వాహకులు ప్రతినెల పెద్ద ఎత్తున ముడుపులు చెల్లిస్తూ ఉండడంతో ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వివరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దాడులపై బెల్ట్ దుకాణాల నిర్వాహకులకు ముందస్తు సమాచారం ఇస్తున్న సంబంధిత ఎక్సైజ్ డ్రైవర్‌పై (ఎక్సైజ్ కానిస్టేబుల్) చర్య తీసుకోవాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు !



హుస్నాబాద్, ఏప్రిల్ 06(జనంసాక్షి)

హుస్నాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అక్కన్నపేట చౌరస్తా, గాంధీ చౌక్ వద్ద స్థానిక బీజేపీ నాయకులు పార్టీ జెండా ఎగరవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్,అడ్వకేట్ కొత్తపల్లి దేవేందర్, అశోక్, దొంతరబోయిన రాజయ్య, గంగిశెట్టి గాంధీ, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు లక్కీరెడ్డి తిరుమల, మహిళమోర్చా రాష్ట్రఅధికారప్రతినిధి తోట స్వరూప,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల,అసెంబ్లీ కన్వీనర్ గురాల లక్ష్మారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్, పట్టణ మాజీ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు, ప్రధాన కార్యదర్శిలు తగరం లక్ష్మణ్,రాయకుంట చందు, బొబ్బిశెట్టి భీమేశ్వర్, ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, గంగిశెట్టి గాంధీ, భోగ మహేశ్వర్, గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వేల్పుల నాగార్జున్, కోశాధికారి అరుణ్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు బొడిగే వెంకటేష్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి భూశంకర్ చారి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పోలోజు రాజేందర్, హుస్నాబాద్ రూరల్ అధ్యక్షులు సంపత్ నాయక్,పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు కిషోర్, పట్టణ అధికార ప్రతినిధి నారోజు నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ బోనగిరి రాజేష్, బిజెపి నాయకులు సాయి ప్రశాంత్ గణేష్ పుదారి శ్రీనివాస్, రాంభూపాల్ రెడ్డి, మ్యాన గోపి, గట్టు శివ,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపూర్ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు రంజిత్ , మధు వీర్, సాగర్ రెడ్డి, రాజు, బుచ్చన్న, గంగాధర్ రావు, బిఎస్‌పి పార్టీ నాయకురాలు ఫాతిమా బేగం, శ్రీదేవి, నారాయణమ్మ, 35 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున స్థానిక, మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా పాలన కు ఆకసితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నచింతకుంట మండలం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలేజీ హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్స్‌పై వార్డెన్ల వేధింపులు ఆపాలి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)



కాలేజ్ హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్లపై వేధింపులకు పాల్పడుతున్న జ్యోతి రెడ్డి, స్వరూపారాణి వార్డెన్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు శనివారం జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, కోశాధికారి చంద్రకాంత్‌లు మాట్లాడుతూ హాస్టల్ వర్కర్లను బదిలీలు చేయాలని డిడిపై ఒత్తిడి తీసుకొచ్చి అనేక రకాల ఆరోపణలకు పాల్పడిన వార్డెన్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ వెల్ఫేర్ డిడి ఇందిరా కు వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలని, వర్కర్ల బదిలీలు రద్దు చేయాలని వారు కోరారు. వర్కర్ల పైన వేధింపులు ఆపాలని, డ్యూటీకి సంబంధం లేని పనులు చెప్పరాదని, ఆధిపత్య భావజాలంతో ఉన్న వార్డెన్లు వర్కర్లను చిన్నచూపు చూడడం వివక్షకు పాల్పడడం ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. కావాలని అబద్ధాలు చెప్పి వర్కర్లపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని, ఈ విషయమై డిడికి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజ్ కుమార్, హాస్టల్ వర్కర్స్ సిబ్బంది అలివేల ,శివ లీల, గీత ,లతా శంకరమ్మ, ఉమా, అంజమ్మ పాల్గొన్నారు.